# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మండల ప్రత్యేక అధికారి సమావేశం...

**అడ్డతీగల, పెన్ పవర్, ఫిబ్రవరి13:** అడ్డతీగల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 17 వ తారీఖు మంగళవారం జరగబోవు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఎన్. రుక్మందయ అడ్డతీగల మండల ప్రత్యేకాధికారి మరియు డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ,రంపచోడవరం వారి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం అడ్డతీగల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు . 1 – 19 సంవత్సరాల వయసు గల పిల్లలలో నులిపురుగుల ఇన్ఫెక్షన్ తగ్గించడానికి ఆరోగ్యకరమైన పోషణను మెరుగుపరచడానికి 17 వ తారీఖున పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు పిల్లలకు వైద్య ఆరోగ్యశాఖ పంపిణీ చెయ్యాలని,ప్రత్యేక అధికారిరుక్మందయ వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపాలను తగ్గించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని అలానే గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం, కాళ్ళకు చెప్పులు ధరించడం తాజా ఆహారం తీసుకోవడం ద్వారా నివారణ మార్గముందని, ఈ కార్యక్రమం ద్వారా పిల్లల శారీరక మరియు మానసిక వికాసం ఏర్పడుతుంది అన్నారు. ఎల్లవరం పి హెచ్ సి పరిధిలో ఉన్న అంగన్వాడీ 49కేంద్రాలు,
పాఠశాలలు 52మొత్తంపిల్లలు 5950, దుప్పులపాలెం పి హెచ్ సి పరిధిలో మొత్తం అంగన్వాడీ కేంద్రాలు 42,
పాఠశాలలు 44, మొత్తం పిల్లలు 3328, ఈ రెండు పి హెచ్ సి ల ద్వారా 17 వ తారీకు న అంగన్వాడీ కేంద్రాల నందు పాఠశాలల యందు పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు పిల్లలకు



వేయడం జరుగుతుందని అడ్డతీగల తాసిల్దార్ దొరకయ్య తెలిపారు . ఇంకా ఎవరైనా మిగిలిపోయిన పిల్లలు ఉంటే 24 వ తేదీ న వేయడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమం లో అడ్డతీగల ఎంపిడిఓ ఏ. వి.వి కుమార్, అడ్డతీగల తాశీల్దార్ ఎన్. దొరకయ్య, మండల విద్యా శాఖాధికారి–1 కె.రమేష్, మండల విద్యా శాఖాధికారి–2 శ్రీనివాస రావు, ఎం .శివ ప్రసాద్ రెడ్డి, వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుప్పులపాలెం, వై.దేవి ప్రియాంక వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్లవరం, మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. అరుణాలత పాల్గొన్నారు.

## నిర్లక్ష్య నిర్వహణలో ఉండ్రాజవరం ఓహెచ్ ఆర్ ట్యాంక్








**ఏలూరు పిబ్రవరి 13 పెన్ పవర్ :** దెందులూరు మండలం. పోతునూరు గ్రామ పంచాయితీ పరిధిలోని ఉండ్రాజవరంలో రక్షిత తాగునీటి సరఫరా ట్యాంక్ అపరిశుభ్ర వాతావరణం తలపిస్తోంది. ట్యాంకు వాచర్ల పనితీరుపై గ్రామస్థుల నుండి విమర్శలు వ్యక్తమౌతున్నాయి. ప్రజలకు సురక్షిత మైన తాగునీరు అందించాల్సి న తాగునీటి సరఫరా ట్యాంక్ పంచాయితీ అధికారుల లేక నిర్లక్ష్యానికి గురవుతోంది. గ్రామంలో ప్రజలకు తాగునీరు సక్రమంగా అందడం లేదని నివాసితులు ఆరోపిస్తున్నారు. సంపు ఫిల్టర్ బెడ్ నుండి తాగునీరు లీకై వృధాగా పోతోంది.పంపు హౌస్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది.సిబ్బంది పర్యవేక్షణ లేమి కారణంగా నీరు వృధాగా పోయినా పట్టించుకొవడం లేదని,రక్షిత మంచినీటి ట్యాంకును నిభంధనల ప్రకారం శుభ్రత పాటించడం లేదు. పంచాయితీ అధికారులు చర్యలు లేక పోవడంతో కలుషిత నీరు సరఫరా జరుగుతోందని నివాసితులు చెబుతున్నారు. నెలల తరబడి పంచాయితీ అధికారుల పర్యవేక్షణ లేకపోయినా మండల పర్యవేక్షణ అధికారులు పరిశీలించిన జాడలేదని కాలనీ వాసులు చెబుతున్నారు.పంచాయితీ టూర్ డైరీలో సంతకం చేసి వెళిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఓహెచ్ ఆర్ ను పరిశీలించిన జాడ లేదలే ఆరోపణ లు వ్యక్తమౌతున్నాయి.మండల పరిషత్ అధికరులు చర్యలు తీసుకుని శివారు ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం స్వచ్ఛమైన తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉండ్రాజవరం నివాసితులు కోరుతున్నారు .

## కొవ్వలి చెరువులో అపరిశుభ్రత







**–తాగునీటితో ట్యాంకు వద్ద స్నానాలు**

**ఏలూరు పిబ్రవరి 13 పెన్ పవర్ :** దెందులూరు మండలం కొవ్వలి గ్రామ ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే చెరువును తూడు,పిచ్చిమొక్కలతో కమ్ముకుంది.నెలల తరబడి ఈ పరిస్దితి ఉన్నా పంచాయితీ సిబ్బంది,ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులు పట్టించుకొవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఈ చెరువు నుండి అపరిశుభ్రత కలిగిన నీరు ట్యాంకుకు చేరిన నీటిని క్లోరినేషన్ చేయకుండా కుళాయిల ద్వారా కుళాయిల ద్వారా ఇళ్లకు సరఫరా చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు ఓహెచ్‌ఆర్ వద్ద వాల్వ్‌లు,ఫిల్టర్ బెడ్‌లలో అపరిశుభ్రంగా ఉన్నాయి.ట్యాంకు వాచర్ విధులలో నిర్లక్ష్యం కారణంగా పంపుహౌస్‌కు తాళం వేయకుండా వెళ్లి పోవడంతో అటుగా వేళ్లే వారు మొటారు ఆన్‌చేసి నిత్యం పంపుహౌస్ వద్ద స్నానాలకు తాగునరు నీటి వృధాచేస్తున్నారు. విద్యుత్,నీటివృధా,మొటారు రిపేర్ల సమస్యలు తలెత్తుతున్నా పంచాయితీ సిబ్బంది పట్టించుకోవడం లేదు.గ్రామ పంచాయితీ డెవలప్ మెంట్ అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో తాగునీటి సరఫరా సిబ్బంది నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి తాగునీటి సరఫరా మెరుగుపరచి,శుభ్రత కలిగిన నీరు సరఫరా అందేవిధంగా చెరువులోని పూడికను,పిచ్చిమొక్కలను తొలగించి చెరువును శుభ్రపరచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## విరిగిన దీపం..వేలాడుతున్న ప్రమాదం



**ఏలూరు ఫిబ్రవరి 13 పెన్ పవర్ :** దెందులూరు మండలం దోసపాడు నుండి పోతునూరు వెళ్లే ప్రధాన రహదారి పక్కన విఘ్నేశ్వర ఆలయం వద్ద ఓ ఎల్‌ఇడి వీధి దీపం విరిగిపోయి తీగల ఆధారంగా వేలాడుతోంది. గ్రామం దహదారి వెంట అండ్ గ్రౌండ్ పైపుల పనులు జరుగుతున్నాయి.దీంతో దీంతో రాత్రుఇక్కడ చీకటి అలుముకుంటొంది.గాలికి తీగలు తెగిపోతే దీపం మీద పడుతోందని నివాసితులు,ద్విచక్ర వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ప్రమాదాలు జరుగక ముందే దీనిని తొలగించి కొత్త దీపం ఏర్పారు చేయాలని కోరుతున్నారు.

## పోతునూరులో పడకేసిన పారిశుధ్యం



**ఏలూరు ఫిభ్రవరి 13 పెన్ పవర్ :** దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో అపరిశుభ్రత తాండవిస్తోంది. గ్రామంలోని రామలింగేశ్వర ఆలయ ముఖమండలం ఎదురుగా ఉన్న వీధిలో మురుగు నీరు రోడ్డుపైనే ప్రవహించడంతో పరిసరాలు అద్వనంగా మారుతున్నాయి.మురుగు పోయే మార్గం లేక తెట్టు కట్టి దోమలు దార్వసనతో స్ధానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు.దాదాపు రెండునెలలు గా సమస్య కొన సాగుతుందని మురుగు పోయే మార్గం చూడాలని,కాలువలు ఏర్పాటు చేయాలని పలు మార్లు అధికారులకు తెలియ జేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కొవ్వలిలో అక్రమంగా విద్యుత్ వాడకం



**ఏలూరు ఫిబ్రవరి 13 పెన్‌పవర్** : దెందులూరు మండలం కొవ్వలి హరిజన వాడంలో ట్రాన్స్‌ఫార్మర్‌కి వైర్లు తగిలించి ఆక్రమంగా మూడురోజులుగా విద్యుత్ వాడకం చేస్తున్నారని ఆరోపణలు వెలువడ్డుయి.కాలనీలోని పి.యస్.రావు మెమోరియల్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి యదేచ్చగా వైర్లు తగిలించి విద్యుత్ దుర్వినియోగం జరుగుతున్నా విద్యుత్ అధికారులు అటువైపుగా చూడడంలేదని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.విద్యుత్ అధికారులు చర్యలు తీసుకుని దుర్వినియెగాన్ని ఆపాలని కోరుతున్నారు

## మారేడుమిల్లిలో టూరిజం అభివృద్ధికి చర్యలు

- గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు
- జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్



**గంగవరం /మారేడుమిల్లి, పెన్ పవర్ ,ఫిబ్రవరి 13 :** మారేడుమిల్లి మండల ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి తగిన చర్యలు చేపడుతున్నట్లు రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు.శుక్రవారం మారేడుమిల్లి మండలం వక్కులూరు గ్రామ సమీపంలోని క్యారీ వ్యాన్ టూరిజం అభివృద్ధి ప్రాంతాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారేడుమిల్లి మండలంలోని అనేక గ్రామాలు పర్యాటకాభివృద్ధికి అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తే పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.ప్రత్యేకంగా టూరిస్టులు హోమ్ స్టేల్లో నివసించడానికి ఆసక్తి చూపుతున్నారని, అందుకు అనుగుణంగా సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీ. బాలాజీ, సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి ఎస్పిరేషనల్ బ్లాక్ సంపూర్ణత అభియాన్ 2.0

- పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్







**గంగవరం /మారేడుమిల్లి,పెన్ పవర్, ఫిబ్రవరి 13 :**ఏజెన్సీ ప్రాంత గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక పాత ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఎస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం -- సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమానికి ఆయనతో పాటు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, ఎంపీపీ సార్ల లత, జడ్పిటిసి గొర్లె బాలాజీ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా పలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆరోగ్యం ఌ పోషణ, విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి వంటి ఆరు ప్రధాన రంగాల్లో సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.జనవరి 28 నుంచి ఏప్రిల్ 14 వరకు మూడు నెలల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఐసిడిఎస్ ద్వారా ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి అవసరమైన పోషకాహారం అందించాలని, బాలింతలకు సమయానుకూలంగా పోషకాహారం సరఫరా చేయాలని సూచించారు.

పశుసంవర్ధక శాఖ అధికారులు రైతులకు పశువుల వ్యాధుల నివారణకు అవసరమైన టీకాలు సమయానికి అందించాలని ఆదేశించారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మూడు మండలాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరింత వేగంగా అమలవుతాయని అన్నారు. రైతులు పండించిన పంటలను కోతుల బెడద నుంచి రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్కొండ రవికుమార్, ఎంపీడీవో రవి కిషోర్, ఎస్పిరేషనల్ అధికారి లవన్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# తోటగూడెంలో కోళ్ల వ్యర్థాలు వ్యర్థాలను తరలిస్తున్న వాహనం సీజ్



**ఏలూరు ఫిబ్రవరి 13 పెన్ పవర్ :** పెదపాడు మండలం తోటగూడెం గ్రామంలో కోళ్ల వ్యర్థాలను రవాణా చేస్తున్న బొలెరో వాహనాన్ని శనివారం నూజివీడు డిఎస్పి కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు, పెదవేగి ఇన్స్పెక్టర్ సి.హెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో, పెద పాడు ఎస్ఐ ఆర్.శ్రీనివాస్ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పెదపాడు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టుల హాజరు పడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ చికెన్ వ్యర్థాల వల్ల కలిగే ఆరోగ్య సమస్య లు చికెన్ వ్యర్థాలను నిర్లక్ష్యంగా పార వేయడం లేదా, అక్రమంగా తరలించడం వల్ల తీవ్ర దుర్వాసనతో పాటు వాయు కాలుష్యం ఈగలు, దోమలు పెరగడం ద్వారా వ్యాధుల వ్యాప్తి కాలరా, టైఫాయిడ్, డయేరియా వంటి అంటు వ్యాధులు భూగర్భ జలాలు కలుషితం కావడం చర్మ సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్య లు ప్రజల ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఇటువంటి చర్యలు చట్ట విరుద్ధం మాత్రమే కాకుండా సమాజానికి హానికరమని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఇలాంటి అక్రమ కార్య కలాపాలు గమనించిన వెంటనే డయల్ 112 కు గాని పెదపాడు ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796637 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచు తామని అధికారులు హామీ ఇచ్చారు.

# విజేతలో సరోజినీ నాయుడు జయంతి



**తాళ్లపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**తాళ్లపూడి శ్రీ విజేత హై స్కూల్ లో శుక్రవారం సరోజినీ నాయుడు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు సరోజినీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు సరోజినీ నాయుడు జీవిత విశేషాలను వివరించారు. భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా, స్వాతంత్ర్య అనంతరం ఉత్తర ప్రదేశ్ కి తొలి మహిళా గవర్నర్ గా పనిచేసారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 13:**పోలవరం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.శుక్రవారం సాయంకాలం స్థానిక ఐటిడిఏ కార్యాలయ సమావేశపు హాల్లో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి సంబంధిత ప్లాట్‌ఫార్మ్‌లో పొందుపరిచి అప్లోడ్ చేయాలని సూచించారు.ప్రారంభించిన పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో, ఎప్పటికల్లా పూర్తి చేయగలమో స్పష్టమైన సమాచారం ఇవ్వాలని అధికారులను కోరారు. పనుల అమలులో ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.జిల్లాలోని గ్రామపంచాయతీలకు సంబంధించిన డంప్ యార్డుల ఏర్పాటు పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలకు ఆదేశించారు. ఇంకా స్థల సమస్యలు లేదా ఇతర అడ్డంకులు ఉన్నాయా అనే అంశంపై వివరాలు అందించాలని సూచించారు.అభివృద్ధి పనులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని మండల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏపీవో జనరల్ డి.ఎన్.వి రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, ఏ.డి.ఏలు సావిత్రి, రామమోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, సుబ్బయ్య, పీహెచ్ఓ దేవదానం, పిఏఓ ఎల్. రాంబాబు, డాక్టర్ శ్వేత, సిడిపిఓ క్రాంతి కుమారి, డి.ఈలు వెంకటరమణ, మల్లికార్జునరావు, భవాని, సుబ్బారావు, శివ, రమేష్, పీఎంయు అధికారిని చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ. వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి.రుగ్మందయ్య...





**అడ్డతీగల,పెన్ పవర్, ఫిబ్రవరి13:**శుక్రవారం అడ్డతీగల మండల ప్రత్యేక అధికారి , గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రుగ్మందయ్య అడ్డతీగల గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ప్రీ ఫైనల్ పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులు హాజరు 14/14 పరిశీలించారు, పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల మధ్యాహ్నం భోజనం పరిశీలించారు, సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తగా నిర్మిస్తున్న హాస్టల్ నిర్మాణాలను పరిశీలించారు, తాపీ మేస్త్రులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు, నిర్మాణాలను నాణ్యతతో నిర్మించాలని అధికారులకు సూచించారు. నాడు నేడు పనుల నిర్మాణంలో 10 తరగతి గదిలో నిర్మాణం అసంపూర్ణంగా ఉండి పోవడాని గమనించిన ప్రత్యేక అధికారి దానికిగల కారణాలను మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాసరావు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఈ పనులు చేయించిన ప్రధానోపాధ్యాయుడిని అడిగి వివరాలు తెలుసుకొ వలసనిధిగా ఎంఈఓ కు ఆదేశాలు జారీ చేశారు. తాను ఎంక్వయిరీ నిమిత్తం వస్తానని, వారికి మరియు ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడికి కమిటీ సభ్యులకు తెలియజేయాలని ఎంఈఓ శ్రీనివాస రావు ని ఆదేశించారు.

విద్యార్థులు తరగతి గదులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యేక అధికారిరుగ్మందయ్య గుర్తించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 17వ తారీఖున డి వార్మింగ్ డే సందర్భంగా విద్యార్థులందరికీ టాబ్లెట్స్ పంపిణీ చేయాలని ప్రత్యేక అధికారి ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు ఎస్. కృష్ణ వార్డెన్ ,సుందర్ రావు, రేవతి,అశోక్ పాల్గొన్నారు.

# దైవ చింతనతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు. సువర్ణ రాజు.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 13.** ఆధ్యాత్మిక భావనతో ఉంటూ భగవంతునిపై భారం వేస్తే అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించ వచ్చని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు అన్నారు. మండలంలోని కొవ్వూరుపాడు గ్రామానికి చెందిన శివ భక్తులు చిలక సాయి తేజ ఎంతో శ్రమించి రూపాయి నాణేలతో శివలింగాన్ని అత్యంత అద్భుతంగా తయారు చేశారు. ఈ శివలింగాన్ని సువర్ణ రాజు జనసేన నాయకులతో కలిసి వెళ్లి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి తేజ ని ఘనంగా సన్మానించారు. అనంతరం సువర్ణ రాజు మాట్లాడుతూ సాయి తేజ అద్భుతమైన ప్రతిభ కలిగిన యువకుడని కొనియాడారు. ఆ పరమశివుడు పై ఉన్న భక్తితో లక్ష 25 వేల రూపాయి నాణెములతో శివలింగాన్ని తయారుచేసి అద్భుతాన్ని సృష్టించాడన్నారు. సుమారు 400 కేజీలు బరువు ఉన్న ఈ శివలింగాన్ని పట్టిసీమ వద్ద ఉన్న శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయంలో ప్రతిష్టించడం శుభ పరిణామంగా అభివర్ణించారు. భక్తికి ఎవరైనా అర్హులే వయస్సు, ఊరుతో సంబంధం లేదని సాయి తేజ నిరూపించాడని అన్నారు. మారుమూల గ్రామంలో నివసిస్తూ ఆ పరమశివుడిపై ఉన్న భక్తితో అహర్నిశలు శ్రమించి శివలింగాన్ని రూపొందించడం సామాన్యమైన విషయం కాదని ఆ దేవదేవుని కృపాకటాక్షాలు ఉండడం వల్ల ఇది సాధ్యపడిందని సువర్ణ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోసిన గణపతి, చిలక వెంకన్న, ప్రగడ రాంబాబు, పెద్దబాబు, శివ, బాలు, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత.శాప్ డైరెక్టర్ జగదీశ్వరి.





**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 13.**గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి వారు క్రీడల్లో రాణించే విధంగా చూడడమే రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ప్రధాన ధ్యేయం అని రాష్ట్ర క్రీడా ప్రాధికారిత సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. విజయవాడలో రాష్ట్రక్రీడా సంస్థ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాప్ అధ్యక్షులు రవి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ప్లేయర్ ఇంటరాక్షన్ ప్రోగ్రాంకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత గతంలో ఎప్పుడూ లేదని కొనియాడారు. ప్రభుత్వం కామన్ వెల్త్ ఏషియన్ గేమ్స్ లో పాల్గొనే క్రీడాకారులు యొక్క సమస్యలను నేరుగా తెలుసుకొని వారికి అవసరమైన ప్రోత్సాహాలను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. క్రీడలు, క్రీడాకారులకు ప్రభుత్వ మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండిశాప్ లీగ్ ప్రారంమవుతుందన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఈనెల 17వ తేదీ నుండి జరగనున్న ఈ పోటీల్లో 32 రకాల క్రీడలు ఉంటాయన్నారు. అనంతరం జగదీశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో క్రీడలను మరింత అభివృద్ధి చేయనున్నామన్నారు. క్రీడల్లో భాగంగా మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి వారికి మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారికి తర్ఫీదు ఇచ్చి గ్రామస్థాయి నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయికి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని గొప్ప క్రీడాకారులుగా తయారు చేయడమే ఈశాప్ లీగ్ యొక్క ప్రధాన ధ్యేయం అన్నారు. తమ క్రీడా సంస్థ ప్రతినిధులు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ఎంతో మంది క్రీడాకారులతో మమేకమై వారు క్రీడలపై మరింత దృష్టి పెట్టే విధంగా వారిని చైతన్యవంతులు చేసామన్నారు. క్రీడా పాఠశాలలను సందర్శించి అక్కడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళమన్నారు. గ్రేట్ నెలలు ప్రోత్సహించడంలో భాగంగా ఎంతో మంది క్రీడాకారులకు క్రీడా వస్తువులు పంపిణీ చేసిన ఘనత శాప్ నిర్వాహకులకి చెందుతుందన్నారు.ఈ సందర్భంగా శాప్ లీగ్-2026 గోడ పత్రికలను ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన, క్రీడా శాఖ ప్రత్యేక అజయ్ జైన్,శాప్ ఎండి ఎస్ భరణి, ఏవో రమావత్ వెంకటరమణ నాయక్, బోర్డు సభ్యులు క్రీడా అధికారులు, అంతర్జాతీయ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాపవరం సంతాన వెంకటేశ్వర స్వామికి 50 వేల విరాళం..



ఆర్యవైశ్య మండల సెక్రెటరీ కప్పల స్వామి..

**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 13:** కాపవరం శ్రీ సంతాన వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఆర్యవైశ్య కోరుకొండ మండల సెక్రెటరీ కప్పల స్వామి 50 వేలు విరాళం అందజేశారు. శుక్రవారం ఉదయం ఆలయ చైర్మన్ వీరమల్ల జేజి కి తమ విరాళ సొమ్మును అందజేశారు.ఈ కార్యక్రమంలో సత్యవరపు రవిబాబు, బొండాడ శివప్రసాద్, కంచర్ల వెంకటరమణ, చిట్టిబాబు, గ్రంధి కాశి, బొండాడ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల సహకారంతో మహాశివరాత్రికి భారీ అన్నదానం



**సీతానగరం, పెన్ పవర్, ఫిబ్రవరి 13:** పట్టిసీమ దైవ దర్శనానికి వెళ్లే భక్తులకు మహాశివరాత్రి వేడుకలు పర్వదినాన్ని పురస్కరించుకుని సీతానగరం మండలంలోని వంగలపూడిగ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామస్తుల సహకారంతో శివుడు ఆలయం వద్ద ఆదివారం భారీ అన్నదానం కార్యక్రమం కూటమి నాయకులు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

## విద్య ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యము-రమేష్



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 13.** విద్య ద్వారా మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని గోపాలపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మద్దిపాటి రమేష్ అన్నారు. స్థానిక కళాశాల లో ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు వీడ్కోలు సభ శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. కళాశాల ప్రధాన అధ్యాపకులు జి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రమేష్, వ్యవస్థాపక సంఘ సభ్యులు ఈలి శరత్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు ఇరువురు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు కావలసిన అన్ని రకాల వసతులను కల్పిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన, మంచి నడవడిక కలిగిన యువత సమాజానికి ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు కఠోరశ్రమ ద్వారా ఆశించిన ఫలితాలను పొందవచ్చు అన్నారు. అధ్యాపక బృందం మాట్లాడుతూ విద్యార్థులు రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ గోవాడ జాన్ పీటర్, అధ్యాపకులు బి. జె. గాంధీ, ఎన్ శ్రీనివాస్, భవాని, పాప, అమ్మ, అనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుద

## వచ్చేది కార్యకర్తల ప్రభుత్వం అనడానికి నా రాష్ట్ర కార్యదర్శి పదవే ఉదాహరణ-తోట రామకృష్ణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొవ్వూరు నియోజకవర్గంలోని పెద్దేవం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు తోట రామకృష్ణను వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి(పార్లమెంట్)గా నియమించారు. ఈ నేపథ్యంలో తోట రామకృష్ణ బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తోట రామకృష్ణ వైఎస్సార్సీపీ అధినేతతో మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నాకు రాష్ట్ర పదవిని అప్పగించడం చాలా సంతోషకరం అని, మరలా రాష్ట్ర ముఖ్యమంత్రిగా మిమ్మల్ని చేసేవరకు రాష్ట్రంలో శక్తి వంచనం లేకుండా కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా కొవ్వూరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జి తలారి వెంకట్రావు, రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సిఫార్సుతో, రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, పీఏసీ సభ్యులు, మా గురువు ముద్రగడ పద్మనాభం, జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ల ఆశీస్సులతో నన్ను రాష్ట్ర కార్యదర్శి(పార్లమెంట్) నియమించడం జరిగిందని తెలియజేశారు. వీరందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నేను పార్టీకి చేస్తున్న సేవని గుర్తించి నాకు ఉన్నత పదవి అప్పగించడం చాలా సంతోషకరం అని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చేది కార్యకర్త ప్రభుత్వం అనడానికి నా పదవి ఒక ఉదాహరణ అని, చెప్పింది చెయ్యడం మా జగనన్న నైజం అని, .నా లాంటి నియోజకవర్గ నాయకుడిని రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం చాలా గొప్ప విషయం అని జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు.

# శివాలయాలకు పూజా సామగ్రి పంపిణీ



తీగల రవి కవిత సమక్షంలో

**చింతూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పలు శివాలయాలకు శుక్రవారం పూజా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం జనసేన ఉపాధ్యక్షులు తీగల రవి కవిత సమక్షంలో నిర్వహించబడింది. ముందుగా చట్టి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పూజా ద్రవ్యాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే మండలంలోని ఇతర శివాలయాలకు కూడా అవసరమైన పూజా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జనసేన నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు. మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరగేందుకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా గ్రామాల్లో భక్తి వాతావరణం నెలకొంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పత్సమట్ల ధర్మరాజు అధ్యక్షతన జనసేన విస్తృత స్థాయి సమావేశం



**పెన్ పవర్ ఉంగుటూరు ఫిబ్రవరి 13**

పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు దిశానిర్దేశం

ఉంగుటూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ఉంగుటూరు శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన గణపవరం, నిడమర్రు, ఉంగుటూరు మండలాల జనసేన పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంకల్పానికి అనుగుణంగా గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామాల్లో ప్రజలతో నిత్య సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు.

పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేస్తూ, గ్రామాల అభివృద్ధిలో చురుకుగా భాగస్వాములవ్వాలని సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులతో సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వడ్డి రఘురామ్.

**ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధికి రెండు లక్షలు విరాళం ప్రకటించిన వడ్డి**





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 13:**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణం 9వ వార్డులోని ముస్లిం నాయకులు మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ వడ్డి రఘురామ్ ముఖ్య అధితిగా హాజరయ్యారు. స్థానిక ఇబ్బందులు గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు విజ్ఞప్తి మేరకు వడ్డి రఘురామ్ నాయుడు ముస్లింల ఖభరిస్తాన్ (సమాధుల స్థలం)లో మెరక చేయుటకు 200000/- (రెండు లక్షలు) రూపాయలు విరాళంగా ప్రకటించారు. వారికి ఎటువంటి సమస్య వచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో 9వార్డు వైసీపీ ఇంచార్జ్ బూడి దుర్గా ప్రసాద్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ గుండుమోగుల నాగు, కలిశెట్టి తాతా రావు, మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం లో మహాశివరాత్రి వేడుకలు.

**పీఠం ప్రాంగణంలో లక్ష శివలింగాల మధ్య కొలువు దీరిన స్పటిక లింగేశ్వరుడి దర్శనం**









**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 13.**మహా శివరాత్రి పర్వదినాన శివుని ఆత్మలింగం గా చెప్పబడే స్పటికాలింగ దర్శనమే గొప్ప భాగ్యం అన్నారు శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి. తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం గ్రామంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం లో నిర్వహించే మహాశివరాత్రి వేడుకలు విశిష్ట రీతిలో మహాద్భుతంగా జరుగుతాయి. ఈ పీఠం ప్రాంగణంలో లక్ష శివలింగాల మధ్య కొలువు దీరిన స్పటిక లింగేశ్వరుడి మహాశివరాత్రి పర్వదినాను దర్శించడానికి భక్తులు తండోపతండాలుగా విచ్చేస్తారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు విచ్చేసి ఇక్కడ సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం విశేషం. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన భక్తులందరూ సాధ్యమైనంత ఎక్కువసేపు భగవత్ సన్నిధానంలో గడపడానికి ఇష్టపడతారని దానికోసం భక్తుల్ని అలరించే విధంగా అనేక విశేష కార్యక్రమాల సమాహారంగా ఈ సంవత్సరం జరిగే మహాశివరాత్రి వేడుకలను రూపొందించామని తెలిపారు. విచ్చేసిన భక్తులకు సాధ్యమైనంత త్వరగా ప్రాంగణంలో జరిగే మహాకుంభాభిషేక మహోత్సవం తిలకించడానికి విశేష ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, భూప్రస్తార జ్యోతిర్లింగార్చన సహిత లక్ష దీపోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనేక ప్రముఖుల ప్రవచనాలు ఆధ్యాత్మిక నృత్య రూపకాలు భగవన్నామ సంకీర్తనలు నిరంతరాయంగా జరుగుతూనే ఉంటాయని ఎవరికి ఎవరికి ఇష్టమైన రీతిలో వారు ఈ పర్వదినాన్ని భగవంతుడికి దగ్గరగా ప్రాంగణంలో గడిపే విధంగా ఏర్పాట్లు చేసామన్నారు. విచ్చేసే భక్తులందరికీ ఉచిత అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు సెలబ్రిటీలు హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విచ్చేసే భక్తుల సౌకర్యార్థం తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడపబడుతున్నట్లు చెప్పారు. అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి సహకరిస్తున్నట్లు తెలిపారు.

